# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 253, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 11 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్ : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్డ్ 2025 మూడుసార్లు రాసుకోవచ్చని ప్రకటించి.. ఆ తర్వాత రెండుసార్లకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షను రెండుసార్లు రాసేలా జేఏబీ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అలాగే ఐఐటీ కాన్పూర్ ప్రకటన నేపథ్యంలో 2024 నవంబర్ 518 తేదీల మధ్య కాలంలో తమ కోర్సుల నుంచి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు ఉపశమనం కలిగించింది.

## మకరజ్యోతికి వెళ్తున్నారా..? తిరుపతి ఘటనతో అప్రమత్తమైన శబరిమల..!



న్యూఢిల్లీ : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో దేశవ్యాప్తంగా కలకలం రేగింది. తిరుపతి ఘటన నేపథ్యంలో.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కలవరం మొదలైంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే ఆలయాల అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి ఘటన నేపథ్యంలో..అన్ని ఆలయాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. భారీ జన సందోహాలు వస్తున్న నేపథ్యంలో,.. ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

## ట్రంప్ నైపుణ్యం కలిగిన సంధానకర్త.. ప్రజల దృష్టిని మరల్చేందుకే అలాంటి వ్యాఖ్యలు : ట్రూడో



న్యూఢిల్లీ : అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేయాలంటూ ట్రంప్ ఇటీవలే కీలక సూచన చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇద్దరు దేశాధినేతల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు

- రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం



అమరావతి : కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న మిగతా..2లో

## నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?: పవన్ కల్యాణ్

2లో



- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష

అమరావతి : తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు మిగతా..2లో

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల



- రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల
- విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ
- మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య
- మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల

## కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి ఏమీ చేయలేకపోతున్నారా?: బండి సంజయ్



2లో

- ఫార్ములా కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్న
- కేటీఆర్ స్వతంత్ర సమరయోధుడా? అని ఆగ్రహం
- కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి మౌనంగా ఎందుకు ఉంటున్నాడని ప్రశ్న

# దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది

- హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం: రేవంత్ రెడ్డి
- ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్న సీఎం
- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే కల అన్న రేవంత్ రెడ్డి
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్న సీఎం



హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్నారు. సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల అన్నారు.

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు... అందుకే ద్వేషం పెంచుకుంది: కేజ్రీవాల్



- ఢిల్లీని బీజేపీ నేర రాజధానిగా మారుస్తోందని ఆగ్రహం
- దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమయ్యాయని ఆగ్రహం
- మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్న కేజ్రీవాల్

## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు



- రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం

# పాడ్‌కాస్ట్‌లో పిఎం మోడీ అరంగేట్రం

- జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో మోడీ పాడ్‌కాస్ట్‌లో వివరించారు
- 'రాజకీయాల్లోకి ప్రవేశం సులభమే, కానీ విజయం సాధించడమనేది పూర్తిగా భిన్నమైన సవాల్'
- ఒక లక్ష్యం గల వ్యక్తులు కృతకృత్యులు అవుతారని, వ్యక్తిగత ఆకాంక్షలు గలవారు రాజకీయ రంగంలో విఫలం అవుతారని మోడీ

2లో



న్యూఢిల్లీ : ఒక రాజకీయ నేత జయప్రదం కావడానికి కావలసిన లక్షణాలను ప్రధాని నరేంద్ర మోడీ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తో పాడ్‌కాస్ట్‌లో వివరించారు. సంభాషణ శక్తి, అంకితభావం, ప్రజలతో అనుసంధానమై ఉండడం ఆవశ్యకమని ప్రధాని మోడీ ఉద్ఘాటించారు.

## చైనాలో మరో కలకలం... కొత్త వేరియంట్ తో కలవరం!





న్యూఢిల్లీ : చైనాలో హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వైరస్ కు సంబంధించిన కేసులు ఇప్పుడు భారత్ లోనూ కలకలం రేపుతున్నాయి. వీటిపై భయాందోళనలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నా ఆందోళనలు ఆగడం లేదని అంటున్నారు. ఈ సమయంలో చైనాలో మరో కలకలం మొదలైంది. / అవును... మిగతా..2లో

## "గీతా విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు"



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చొప్పదండి లోని గీతా విద్యాలయంలో ఈరోజు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో విద్యార్థినీ,విద్యార్థులు హరిదాసు, గోదాదేవి మరియు సోదమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థినీ లు ముగ్గుల పోటీల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి



మాట్లాడుతూ....సంక్రాంతి పండుగ మన సంస్కృతిలో ముఖ్యమైన భాగం అని ప్రతి విద్యార్థి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో సంబరాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగి మంటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ .లింగారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ
## సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు పెదకాకాని సిపిఐ ఆధ్వర్యంలో.




(జనం రిపోర్టర్ ):మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంనకు పాటిబండ్ల దేవేంద్రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొన్ని రంగారెడ్డి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటల కుమారి లు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల లబ్దిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి పట్టణాలలో సెంటు పల్లెల్లో సెంటున్నారా స్థలాలను కేటాయించి, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభైవేలు రూపాయలు మాత్రమే ఇచ్చారన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లేఅవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగి పొయ్యాయి అన్నారు . ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . ఇసుక, ఇటుక, ఇనుము, కంకర లతో పాటు గృహోపకరణాల ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు . కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాల తో పాటు గృహ నిర్మాణానికి ఇస్తామన్న నాలుగు లక్షల రూపాయలు సాలవన్నారు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో సంతకములతో కూడిన వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ మోజేష్ బాబు రామిశెట్టి శ్రీనివాసరావు సిహెచ్ విజయలక్ష్మి గంగ కోటేశ్వరమ్మ నాగేశ్వరరావు అరుణ గోపి సుబ్బారావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## గ్రంధి దుర్గారావు గారి పుట్టినరోజు సందర్భంగా
## యాచకులకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ గ్రంధి దుర్గారావు గారి పుట్టినరోజు ఈరోజు పుట్టినరోజు సందర్భంగా హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు దుర్గారావు హెూప్ ఫౌండేషన్ కి చేస్తున్న సేవలకు కృతజ్ఞతగా ఈరోజు భోజనం వసతి కల్పించడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం పొదిలి పెద్ద మసీదు ఆవరణలో తిరుగుతున్న యాచకులకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది దీని సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ మాట్లాడుతూ దుర్గారావు గారు హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కి మాత్రమే కాకుండా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ కి మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి కి ఎన్నో సరుకులను మరియు భోజనాన్ని అందజేస్తూ ఎందరో ఆకలి తీరుస్తూ మరియు మరెందరో ఇంట్లో ఉండడానికి తినడానికి జరగని నిస్సహాయ పరిస్థితుల్లో హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ శ్రీనివాస్ తో పాటు కలిసి గ్రంధి దుర్గారావు గారు, కూడా అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యుల పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది దుర్గారావు గారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉంటేనే మాలాంటి ఫౌండేషన్ నిర్వాహకులకు మరియు నిరుపేదలకు సహాయం అందుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధ తదితరులు పాల్గొన్నారు.

## దశావతార శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ధూళిపాళ్ల.





పొన్నూరు (జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో ని ఎన్ హెచ్-5 రోడ్డు ప్రక్కన రెయిన్ ట్రీ పార్క్ లో శ్రీ దశావతార శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం ముక్కోట ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## . గుంతలు పూడ్చారు.
## వెంప,తుందుర్రు రోడ్లకు మోక్షం.



భీమవరం,(జనం రిపోర్టర్ ):ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లుగానే భీమవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు గుంతలు పడ్డ రోడ్ల మరమ్మత్తు పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయించారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని పలు గుంతల రోడ్లకు ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతు పనులను చేపట్టారు. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తు పనులకు కూడా నోచుకోని భీమవరం మండలం పరిధిలోని పెదగరువు బోర్డర్ నుండి వెంప వరకు, బేతపూడి నుండి తుందుర్రు వరకు రోడ్లకు మోక్షం కలిగింది. సుమారు 72 లక్షల నిధులతో మరమ్మత్తు పనులను చేపట్టారు. సీనియర్ కాంట్రాక్టర్ వాసు దగ్గరుండి మరీ ఈ రోడ్లకు మరమ్మత్తు పనులను చేయిస్తున్నారు. ఇప్పటివరకు ఈ రోడ్లకు కనీసం మరమ్మత్తులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడడంతో పాటుగా పలువురు ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్లపై గుంతల్లో పడి మృత్యువాత పడ్డారు. గత వైసిపి ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులకు గాని, రోడ్ల నిర్మాణానికి గాని నిధులు మంజూరు చేయకపోవడంతో రోడ్లు మరింతగా అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా రోడ్ల పనులకు నిధులను మంజూరు చేసి, సంక్రాంతి నాటికి రోడ్ల మరమ్మత్తులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. ఎవరైనా రోడ్లు బాగోలేదని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తే ఆ బాధ్యత ఆ స్థానిక ఎమ్మెల్యేలే తీసుకోవలసి ఉంటుందని కూడా చంద్రబాబు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భీమవరం మండలంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు వేగవంతంగా రోడ్ల మరమ్మత్తు పనులను చేయిస్తున్నారు.

## దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల
## ప్రాథమిక పాఠశాల లో ముగ్గుల పోటీలు



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ): అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా స్కూల్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు గంధం కళావతమ్మ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయాలను చాటే విధంగా విద్యార్థులు చక్కగా ముగ్గులు వేసి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు విద్యార్థులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులందరూ మంచిగా చదివి ఉన్నత స్థానం ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా స్కూల్ ఉపాధ్యాయులు పద్మమ్మ ఆనందలక్ష్మి శ్రావణి జ్యోతి వరలక్ష్మి మాసుం బి శ్రీలత స్కూల్ సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో పొన్నూరులో ఆందోళన.




పొన్నూరు (జనం రిపోర్టర్ ): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ సిపిఐ ఆధ్వర్యంలో. పొన్నూరు మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల లబ్దిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభైవేలు రూపాయలు మాత్రమే ఇచ్చారన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లేఅవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ఇసుక, ఇటుక, ఇనుము, కంకరలతో పాటు గృహోపకరణాల ధరలు పెరిగిన కారణంగా ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాల తో పాటు గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి గృహం నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో సంతకములతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గేయ రసిత దేవరకొండ శ్రీనివాస్, బుల్లి వెంకయ్య, వెంకాయమ్మ, రజిని, రామలక్ష్మి, సుబ్బమ్మ, కోటేశ్వరమ్మ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ముందు సినిమా బ్యానర్లు..




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎస్ పి పి రోడ్డులో గల మున్సిపల్ ఉర్దూ ఎలిమెంటరీ పాఠశాల ముందు గురువారం గేమ్ చేంజర్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి హీరో అభిమానులు తన అభిమానాన్ని చాటుకున్నారు. విద్య దేవాలయం ముందు సినిమా బ్యానర్లు నిర్మించడంపై అధికారులు ఏమి చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గేటు ముందు స్థలాన్ని ఆక్రమించి పాఠశాల పరువును నడివీధిలో అవమానపరిచినట్లు పలువురు పట్టణ ప్రముఖులు ఆరోపిస్తున్నారు. పాఠశాల గేటు ముందే నిర్మించి వారాల తరబడి బ్యానర్ లు ఉంచటం పై పాఠశాల ఉపాధ్యాయులు కూడా మిన్నకుండి పోవటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. హీరోల అభిమానానికి గుడి, బడి అన్న తేడా లేకుండా ప్రవర్తించటం విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పాఠశాల గేటు ముందు బ్యానర్లను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# పాఠశాల విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి వేడుకలు....
# రామగుండం ప్రాంతాన్ని స్టడీ హబ్ గా ఏర్పాటు చేస్తా....
## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాగూర్....









రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని త్వరలో స్టడీ హబ్ గా ఏర్పాటు చేస్తానని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఆట పాట, గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రెండున్నర కోట్ల వ్యయంతో స్కూలు అందమైన భవనంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే క్రమంలో ఎప్పటికప్పుడు విద్యార్థుల సంఖ్య పెంచాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు. గతంలో ఈ స్కూల్‌లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం గొప్ప గొప్ప స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే అన్ని రకాల విద్యా అవకాశాలను కల్పించామన్నారు. మెడికల్ కాలేజీ తో పాటు నర్సింగ్, తదితర అదనపు కోర్సులను కూడా తీసుకువస్తున్నామన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రత్యేకంగా వ్యవసాయం చేసే రైతులకు, రైతు కూలీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న చెడును ప్రారదోలి మంచిని ఆస్వాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అజ్మీరా తో పాటు ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీచర్స్, తల్లి దండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా సిస్కో థింగ్‌క్యూబేటర్ ఇన్నోవేషన్ మేళా..






పొన్నూరు(జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సిస్కో థింగ్‌క్యూబేటర్ ఇన్నోవేషన్ మేళా%-%2025ను ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజ్ఞాన్స్ వర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, ఈసెల్, నాస్కామ్ సంయుక్త ఆధ్వర్యంలో సిస్కో ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాస్కామ్ ఫౌండేషన్ ఇన్నోవేషన్ మేనేజర్ సహన్ రాజ్ మాట్లాడుతూ సిస్కో థింగ్‌క్యూబేటర్ ఇన్నోవేషన్ మేళా%-%2025 ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మరియు వ్యాపారాత్మక ఉత్సాహాన్ని కలిగించడానికి ఒక డైనమిక్ వేదికగా నిలుస్తుందన్నారు. యువతలో నూతన ఆవిష్కరణలను పెంపొంపొందించే మైండ్‌సెట్‌ను పెంచేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు, ఆవిష్కరణలు, వ్యాపార వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిపై కృషి చేస్తామన్నారు. అనుభవజ్ఞుల నుండి ప్రేరణాత్మక సెషన్లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. యువ ఆవిష్కర్తల ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించడానికి అవకాశాలను కల్పిస్తామన్నారు. యువ ఆవిష్కర్తలను పరిశ్రమలో ఉన్న నిపుణులు, మెంటార్లు, పెట్టుబడిదారులతో కనెక్ట్ చేయడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సిస్కో మరియు నాస్కామ్ ఫౌండేషన్‌లు రెండు కూడా యువత ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు వారి వ్యాపార ప్రయాణాన్ని సాఫల్యవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఇన్నోవేషన్ మేనేజర్ అల్‌బర్ట్ డైలన్ మాట్లాడుతూ యువ ఆవిష్కర్తలకు మెంటారింగ్ మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్కింగ్ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఆవిష్కరణలను వాణిజ్య రూపం పొందేందుకు ఆర్థిక మద్దతు కల్పించడం, విద్యాసంస్థలలో ఆవిష్కరణాత్మక వాతావరణాన్ని ఏర్పరచడం, యువ ఆవిష్కర్తలకు పరిశ్రమలో అవకాశాలు కల్పించడానికి సహాయపడతామన్నారు. అనంతరం ఐడియథాన్ పోటీ నిర్వహించారు. విద్యార్థుల నుంచి వచ్చిన 256 ఐడియాలలో అత్యుత్తమమైన 10 టీమ్‌ల ఆవిష్కరణల పరిష్కారాలను తుది పోరుకు అర్హత సాధించారని వెల్లడించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొదటి బహుమతి: రూ.10,000, రెండవ బహుమతి: రూ.5,000, మూడవ బహుమతి: రూ.3,000 అందజేసారు. అనంతరం వారి ఐడియాలను ప్రోడక్ట్ రూపంలో వినియోగంలోకి తీసుకురావడానికి రూ.5 లక్షల సీడ్ గ్రాంట్‌ను కూడా మంజూరు చేస్తారు. కార్యక్రమంలో నాస్కామ్ ఫౌండేషన్‌లో ఇన్నోవేషన్ మేనేజర్లు సహన్ రాజ్, అల్‌బర్ట్ డైలన్, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ గీతేష్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, టీబీఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు ఇవ్వాలని పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ కు వినతి



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాలు వెంటనే చెల్లించాలని డిప్యూటీ కమిషన్ సుధాకర్ ను జేఏసీ నాయకులు కోరారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఎన్ని నెలలు పెండింగ్ లో ఉన్న మండలాల జాబితాను డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. డిప్యూటీ కమిషనర్ ను కలిసిన వారిలోతెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపి.అరుణ్ కుమార్జి.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, రాష్ట్ర నాయకుడు మల్లయ్య పాల్గొన్నారు.

## ఈశాల తక్కల్లాపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన....

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: పాలకుర్తి మండలంలోని ఈశాల తక్కల్లాపల్లి గ్రామంలో ప్రజా అవసరాలకు, గ్రామ అభివృద్ధి కోసం, గ్రామంలో పారిశుద్ధ్య పరిశుభ్రత కోసం , సీసీ రోడ్డు లు, మురుగు నీరు కాలువలు, ప్రహరీ గోడ, మహిళ సోదరి మణుల కోసం బతుకమ్మ ఘాటు ఇలా అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. 1200 మీటర్ల పొడవైన సీసీ రోడ్డు కోటి 10 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో ఏర్పాటు చేసే సీసీ రోడ్ ను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.పాలకుర్తి మండలంలోని ఈశాల తక్కల్లాపల్లి గ్రామంలో సిడిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల 20వేల రూపాయలతో హైస్కూల్ ప్రహరీ గోడ శంకుస్థాపన చేయడం జరిగింది.ఈసాల తక్కల్లాపల్లి గ్రామంలో గండి కోట వీరేశం ఇంటి దగ్గర నుండి, పొన్నం బుగ్గయ్య ఇంటి వరకు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 5 లక్షల మురుగు కాలువ నిర్మాణానికి,భూమిపూజ చేసారు ఈసాల తక్కల్లాపల్లి గ్రామంలో డిఎంఎఫ్ టి నిధుల ద్వారా 5 లక్షల రూపాయల తో చెరువు దగ్గర బతుకమ్మ ఘాటు నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..



పాలకుర్తి మండలంలోని ఈశాల తక్కల్లాపల్లి గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యం తో, గ్రామాన్ని అభివృద్ధి చేయడం చేయడం కోసం ఆయాల్లా ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారంగా, ఇవాళ అనేక కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉంది, రానున్న 4 సంవత్సరాలలో ఇంకా అనేక కార్యక్రమాలు మన ఈశాల తక్కల్లాపల్లి గ్రామంలో చేయడానికి నేను మీలో ఒక్కరిగా,ఈ గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడానికి మీరు అందరూ నాకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో, జ్యోతి , పంచాయతీరాజ్ డి ఇ , అప్పలనాయుడు ఎ ఇ రష్మష్, సంబంధిత అధికారులు, పాలకుర్తి మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు పండుగలు దోహద పడతాయని విజ్ఞాన్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాజిద్ పాషా అన్నారు. శుక్రవారం కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు మన దేశం పుట్టిన ఇల్లని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతగా అభివృద్ధి చెందిన, దేశ విదేశాలలో ఉద్యోగ వ్యాపారాలలో స్థిరపడినప్పటికీ ప్రజలు సంక్రాంతి పండుగ రోజు గ్రామీణ ప్రాంతాలకు రావడం ఆనవాయితీగా జరుగుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే సంక్రాంతి వేడుకలు భావితరాలకు ఆదర్శం అన్నారు. ఈ మేరకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పై నాగమల్లేశ్వరరావు కళాశాల వైస్ ప్రిన్సిపల్ రిజ్వాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు



ఆత్మకూర్(జనం రిపోర్టర్ ): సంక్రాంతి పండుగ సందర్భంగా ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినిలకు పాఠశాల అధ్యాపక బృందం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సందర్భంగా ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి.జె విశ్వేశ్వర్, శ్రీ రాఘవేంద్రరావు, ఎం.వీణ, ఎం .లలితమ్మ, ఎ,కురుమూర్తి, కే,చైతన్య రాణి, సునీల్ కుమార్ రెడ్డి, పావని, రాఘవేందర్, బాలకృష్ణ, బుచ్చయ్య, రామన్ గౌడ్, సతీష్ కుమార్, విమల, అనిత, కళాశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రంగవల్లుల విజేతలకు బహుమతి ప్రధానం చేసి కర్ర సత్య ప్రసన్న



రామడుగు,(జనం రిపోర్టర్ ):రామడుగు మండలం గోపాలరావుపేట జెడ్పి హెచ్ ఎస్ లో ముందస్తుగా ఉపాధ్యాయులు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,గోపాలరావుపేట మాజీ ఎంపీటీసీ తాజా మాజి సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి మొదటి బహుమతి 500రూ,,రెండవ బహుమతి 300 రూ,,మూడవ బహుమతిమూడవ బహుమతి 200 రూ,, విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామడుగు మండల విద్యాధికారి ,ప్రధానోపాధ్యాయులు వేణుకుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగానే జన్మదిన శుభాకాంక్షలు




రేపల్లె (జనం రిపోర్టర్ ):నిజాంపట్నం బొర్రావారిపాలెం శ్రీ అంకమ్మపల్లి ఆలయం వద్ద రాష్ట్ర రిజిస్ట్రేషన్ స్టాంపులు మరియు రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కేసన సోమయ్య నాగ ముత్యాలమ్మ మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్న అనగాని సత్యప్రసాద్ సమక్షం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రానికి మన నియోజకవర్గానికి మన పంచాయతీకి జరుగుతున్నాయని కొనియా డారు .ఈ సందర్భంగాఎంపీటీసీ సురేంద్ర గుడారంకమ్మ మాట్లాడుతూ మన పంచాయతీకి అనేక నిధులు ఇచ్చారు వారు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మన గ్రామ దేవత అంకమ్మతల్లినకోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసన వెంకటపమిడయ్య ,బొర్రా వెంకటేశ్వరరావు , శ్రీనివాసరావు, లుక్కా సోమేష్, సుశీల,బొర్రా తిరుపతమ్మ , గోపాలరావు, మాన్యం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి వేడుకలు పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో,ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో చిన్నారులు హరిదాసు, నాంచారమ్మ, అచ్చమైన నాగరికత సాంప్రదాయం ఉట్టిపడేలా పలు వేషధారణలతో, పలు సంస్కృతిక ప్రదర్శనలతో అలరించడం జరిగింది. పతంగులు కూడా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ హైమావతి ,సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లను నరికే సంస్కృతి వీడాలి... ఆలం నర్స నాయుడు



నార్పుల,(జనం రిపోర్టర్ ):వెంకట శివుడు యాదవ్, శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం కొండుగారికుంట గ్రామానికి టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్ నాయుడు , తోటలో 1000 కి పైన అరటి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు వెంకట



శివుడు యాదవ్ ,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు అక్కడికి వెళ్లి అరటి చెట్లు నరికివేతకు గురైన తోటను పరిశీలించారు. కన్న బిడ్డల్లా పెంచుకున్న అరటి చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలాన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలరంగయ్య, శ్రీరామ్ రెడ్డి,శివశంకర రెడ్డి,బాబు,ఐటీడీపి విజయ్,చంద్ర, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమకు పెద్దపీట: వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు...




నార్పుల,(జనం రిపోర్టర్ ):నార్పుల మండలం బొందలవాడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల షెడ్డును వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు ప్రారంభించాడు. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేయకపోవడంతో తీవ్రంగా రైతులు నష్టపోయారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రత్యేకంగా రైతుల కోసం డ్రిప్పు, స్ప్రింక్లర్లు , పశువులకు రుణాలు, పశువుల షెడ్డులు, గొర్రెల షెడ్డులు తదితర వాటిని రైతులకు ఉపయోగపడేలా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. నేను రైతు అని చెప్పుకోవాలంటే భయపడేవారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఎన్నో పథకాలు లబ్ధి చేకూరుస్తుంది అందువల్ల నేను రైతు అని గర్వంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, వెటర్నరీ అసిస్టెంట్ గంగాధర్, రైతు వెంకటరమణ పాల్గొన్నారు.

## నార్పలలో కన్నుల పండుగ వైకుంఠ ముక్కోటి ఏకాదశి



నార్పుల,(జనం రిపోర్టర్ ): అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం లోని నార్పల మండలం కేంద్రంలో వెలసిన శ్రీ చక్ర శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోమరియు గవ్వల వీధిలో వెలసిన లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి సన్నిధి యందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి పండుగను కన్నుల పండుగగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా ఈ రెండు ఆలయాలలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తాదులందరూ స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ చక్ర శ్రీనివాసుని సన్నిధి యందు పూజా కార్యక్రమాలన్నీయు పండితులు మాడుగుల రఘునాథ శర్మ ఆధ్వర్యంలో జరిగినవి. శ్రీ చక్ర శ్రీనివాసుడు పూల అలంకరణలో సాక్షాత్తు ఆ తిరుమలేశుడినే మైమరిపించే విధంగా ఉందని స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తాదుల అనుకుంటూ ఉండడం విశేషం. ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా స్వామివారికి వేకువ



జాము నుంచి పంచామృత అభిషేకం, గంధపునీళ్ల స్నానాభిషేకం, కళ్యాణం, గ్రామోత్సవము తదితర పూజా కార్యక్రమాలు జరుగగా, పూజా కార్యక్రమాలను పండితులు మాడుగల రఘునాథ్ శర్మ, మాడుగుల గంగాధర్ శర్మ, మంజునాథ్ లు చేయగా, శ్రీదేవి, భూదేవి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవమును పండితులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినది. స్వామివారి కల్యాణోత్సవం ను నార్పల సంజీవరెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. స్వామివారికి పూలాలంకరణ కోసం పూలు ఎరుకుల పెద్దన్న వితరణ చేయగా, ఆలయానికి విచ్చేసిన భక్తజన సందోహమునకు గూడపు రెడ్డి వెంకట శివారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో కూడా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములతోపాటు అన్నదాన కార్యక్రమమును గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు. వేకువ జాము నుంచి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వామివారి దర్శనానికి విశేషంగా తరలివచ్చి స్వామి వారి తీర్థప్రసాదములను స్వీకరించడం జరిగింది. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారు మ్రోగిపోయింది. వెంకటేశ్వర స్వామి వారి సేవలలో చింతా రామకృష్ణ, గంటా శ్రీనాథ్, మాదాసి లక్ష్మీనారాయణ, బారిక కుళ్లాయప్ప, చిలబండ్ల రాంబాబు, కానల గోవిందు, పాముల లక్ష్మీదేవి, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న భూములకు పట్టాలి పేద గిరిజన రైతుల పాదయాత్ర



వనపర్తి (జనం రిపోర్టర్ ):150 ఏండ్లుగా గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నవారికీ పట్టాలుఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘం ఆధ్వర్యంలో 22 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర శుక్రవారం వనపర్తి జిల్లా ఘనపురం మండలంలోని కర్నే తాండ నుండి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వరకు ఈ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు ఉపాధ్యక్షులు ఎస్,అజయ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్. తెలంగాణ వ్యవసాయ కార్మికరాష్ట్రసంఘం ఉపాధ్యక్షురాలు పద్మ. మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మిలు మాట్లాడుతూ,ఘనపూర్ మండలంలోని మామిని మాడ శివారు లోని ఎనికి తాండ మేడి బావి తాండ ముందరి తండా కర్నే తండా ఆముదం బండ తండా చిన్న పీరు తండా నిత్య తండా





భీముని తండా గిరిజనులు తరాల నుండి వ్యవసాయ భూమి సాగు చేస్తున్న బట్ గిరిజనులకు పట్టాలు మాత్రం లేకపోవడం ప్రభుత్వ అధికారులకు సిగ్గుచేటని ఆర్. వెంకట్రాములు ఆరోపించారు. రాజశేఖర్ బహదూర్ వనపర్తి సంస్థాన్ ఆఫీసులపేరుట 460 ఎకరాల భూమి ఉండడం సీలింగ్ చట్టానికి వ్యతిరేకం అని ఆయన రియాబట్టారు. ఉమ్మడి రాష్ట్రంలోని సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక కుటుంబానికి 53 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ. ఆయన పేరుపై 460 ఎకరాలు భూమి ఉండడం చట్టాలకు వ్యతిరేకమని ఆయన ఎద్దేవా చేశారు. 150 ఏళ్లుగా లంబాడ గిరిజనులు భూములు సాగు చేసుకుంటున్నాప్పటికీ నేటి వరకు పట్టాలు ఇవ్వకపోవడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని ఘాటుగా ఖండించారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలోను ప్రస్తుత కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి అయినప కూడా ఇందిరమ్మ రాజ్యంలోనూ కూడా గిరిజనుల లంబాడాల పట్ల సాగులకు పట్టాలి ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదని హితావు పలికారు. సర్వేనెంబర్ 369 నుంచి 414 లోని 463 ఎకరాల భూమి లో 153 కుటుంబాలు ఉన్న భూములకు పట్టాలు ఇవ్వకుండ గిరిజన లంబాడాల పట్ల అమానుషంగ ప్రవర్తించిన సరికాదని తీరు గర్వనీయమని ఎద్దేవా చేశారు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గారు మెగారెడ్డి గార్లు తక్షణమే స్పందించి సాగు చేసుకున్న గిరిజన లంబాడ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీ లోపు సాగు చేసుకుంటున్న గిరిజన కుటుంబాలను ఇంటికి పట్టాలు పంపిణీ చేసి రైతుబంధు వర్తించే విధంగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారుల తీరు తీర్పులో మార్పు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రి గారికి కలవనున్నట్లు ఆయన తెలిపారు. గిరిజనులకు పట్టాలి ఇవ్వకపోవడం వల్ల రైతుబంధు రైతు బీమా. వివిధ రైతు సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకువచ్చి రైతుల న్యాయమైన పోరాటం. భూమి పట్టాలు సాధించేవరకు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రస్తుతం ఏవో ఆర్డీవోల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని. వారు స్పందించని యెడల రాష్ట్ర ముఖ్యమంత్రి రెవెన్యూశాఖామంత్రికి ఈ సమస్యను విన్నవించే విధంగా ప్రయత్నిస్తామని. రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమం పెద్ద ఎత్తున చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా. గిరిజన సంఘం జిల్లా నాయకులు సక్రునాయక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.మహేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య. సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు బొబ్బిలి నిక్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐని మర్యాద పూర్వకంగా కలిసిన సీపీఐ బృందం



ఎటపాక (జనం రిపోర్టర్ ): ఎటపాక సీఐ ఎం కన్నప్పరాజుని ఎటపాక సీపీఐ బృందం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ,మండల కార్యదర్శి ఎలిశాలా నాగరాజు,ఎంపీటీసీ కంటె రాజు,డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి చండీయాగం హెూమం





రేపల్లె (జనం రిపోర్టర్ ):ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేద పండితులు సమక్షములో మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మోపిదేవి వెంకట రమణారావు దంపతులు వారి స్వగృహంలో లక్ష్మీ గణపతి చండీయాగ పూజలు నిర్వహించారు. మోపిదేవి భార్య అరుణ భాస్కరి, కుమారుడు రాజీవ్ తో కలిసి స్వగృహంలో ఏర్పాటు చేసిన హెూమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి కావడంతో తొలుత స్థానిక ఉప్పూడి రోడ్లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను మోపిదేవి దంపతులు నిర్వహించారు ఈ సందర్భంగా హెూమం కార్యక్రమంలో మోపిదేవి వెంకట హరినాథ్ బాబు తలశిల శ్రీనివాసరావు గడ్డం రాధాకృష్ణమూర్తి అల్లం శెట్టి శ్రీనివాసరావు చెన్ను లక్ష్మణరావు ఐ నాల సాంబశివరావు, మోపిదేవి అభిమానులు పాల్గొన్నారు

## ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా గొర్రె రాజు నియామకం...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. ఎన్టిపిసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అన్నపూర్ణ కాలనీ ఏరియాలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్ హాజరై,గొర్రె రాజు ని పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోని నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ సి ఆర్ పీ ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు భుషిపాక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ... గతంలో అఖిల భారతతియ విద్యార్థి పరిషత్, ఉపాధ్యక్షుడిగా , బాగ్ కన్వీనర్ గా, భారతీయ జనతా యువమోర్చా రామగుండం కార్పొరేషన్ కార్యదర్శిగా , దళిత మోర్చా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా, దళిత మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గా బిజెపి రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా, వివిధ బాధ్యతలు చేపట్టారు. దానిలో భాగంగా మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజీవన్ రావు, ఆశయ సాధన కోసం, బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాటం చేయాలని, జిల్లాలోని ప్రతి గడపగడపకు సంస్థను చేరవేసి బలోపేతానికి కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాలకు ఏ కష్టం వచ్చినా కష్టంలో ముందుండి పని చేయాలని అన్నారు. ఎస్ సి ఆర్ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు మాట్లాడుతూ.. నా నియమకానికి కృషి చేసినటువంటి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మారేడు మోహన్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూప్పక సంతోషి మహారాజ్ కి, ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్దపెల్లి జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఆశయసాధన కోసము పనిచెస్తనని, నన్ను నమ్మి నాకు బాధ్యత ఇచ్చినందుకు నా శ్వాయసక్తుల ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సంస్థను బలోపేతం చేసే దిశగా పెద్దపల్లి జిల్లాలో కృషి చేస్తానని అన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్బంగా పంచముఖి హనుమాన్, వెంకటేశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకొన్న సీపీ.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మందమర్రి లోని పంచముఖి హనుమాన్ ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయంకి చేరుకొన్న రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, డిసిపి భాస్కర్,ఇతర పోలీస్ అధికారులు పూజారులు అనంత ఆచార్యులు, డింగరి కృష్ణకాంత్ చార్యులు, నరసింహ శాస్త్రి చార్యులు మంత్రోచ్ఛారణ నడుమ దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిపి, డిసిపిలను స్వామి వారి శేష వస్త్రాలతో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సీపీ



మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల ఎలాంటి ఇబ్బంది లేకుండా దైవ దర్శనం కొరకు అన్ని ఆలయాల లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు అందరూ ప్రశాంతంగా క్యూ లైన్లు పాటిస్తూ దైవ దర్శనం చేసుకోనీ ప్రశాంతంగా వెళ్లాలని కోరారు. ప్రజలు అందరు ప్రశాంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని, అందరికి మంచి జరగాలని, అందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.సీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశి ధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సెలవులు సంతోషంగా జరుపుకోవాలి ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినిలు ముగ్గుల పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు బాలురు మరియు బాలలతో పాటు ఉపాధ్యాయులు గాలిపటం ఎగురవేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవాలని సంక్రాంతి సెలవులు సంతోషంగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ గట్టు శ్రీవాణి సంఘం పట్ల సురేందర్ మాధవరపు శారద సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులుగా వాసిమ్ బేగ్



మడకశిర (జనం రిపోర్టర్ ):ముస్లిం ఐక్యవేదిక సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు గా మడకశిరకు చెందిన వాసిమ్ బేగ్ ను నియమించినట్లు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వాసిమ్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి మైనార్టీల అభ్యున్నతికి పాటుపడతానన్నారు.మైనార్టీలు ఎదుర్కొనే ప్రతి సమస్యలోనూ వారికి మార్గదర్శకుడిగా ముందుండి నడిపిస్తానని మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని మండలాలలోను ముస్లిం ఐక్యవేదిక సంస్థ అభివృద్ధికి పాటుపడతన్నానరు. నన్ను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ కి,రాష్ట్ర స్పోక్ పర్సన్ ఖలీల్ సయ్యద్, సత్య సాయి జిల్లా అధ్యక్షులు గౌస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## టిడిఆర్ బాండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కూటమి శ్రేణులతో కలిసి జి బి సి రోడ్డు నిర్వాసితులకు ట్రాన్స్ ఫర్ డెవలప్మెంట్ రైట్స్ (టి డి ఆర్) బాండ్లు 41 మంది కి అందించారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి ముఖ్యమేనని ప్రజలకు న్యాయం జరగాలని అది కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. నిర్వాసితులుమిగిలిన వారందరికీ టి డి ఆర్ బాండ్లు మార్చి నాటికి అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తెలియజేశారు.గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు డ్వాక్రా గ్రూపుల ముసుగులో కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి పాలన అంతా అవినీతిమయమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్వాసితులు,కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్యాలను సాధించుకునేటందుకు విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జి సి డి ఓ సుబలక్ష్మి




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):విద్యార్థులందరూ లక్ష్య సాధన తో చదువులను శ్రద్ధతో చదివినట్లయితే భవిష్యత్తుకు మూలాధార మౌతుందని స్ఫూర్తి ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని కేజీబీవీ లో విద్యార్థులకు పల్లె శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కేజీబీవీలో జరిగిన స్ఫూర్తి ప్రోగ్రాంలో జిసి డివో. సుబలక్ష్మి, పల్లె శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు ఉన్నత చదువులను చదువుకోవడానికి భవిష్యత్తు నిర్ణయాలను తీసుకొని లక్ష్యసాధన తో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ ఇతరులపై ఆధారపడకుండా చదువుకోవాలని వారు సూచించారు. విద్యార్థులందరూ యోగ, ధ్యానం ద్వారా ఏకాగ్రత పెంచుకోవాలని విద్యార్థులకు కోరారు. మారుతున్న




కాలానుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని పల్లె శ్రీనివాసులు సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ విద్యార్థు లందరూ చక్కటి ప్రణాళికను చేసుకొని వార్షిక పరీక్షలకు తయారు కావాలని సుబ్బలక్ష్మి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న లక్ష్యాన్ని అధికమించి ఎన్ని అడ్డంకులు వచ్చిన మంచిగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ. కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ రామకోటయ్య గారి సహకారంతో నిరుపేదలకు సరుకులు పంపిణీ



(జనం రిపోర్టర్ ):ఎవరూ లేక ఏటు వెళ్ళాలో తోచక పొదిలికి చెందిన జ్యోతి అనే మహిళ ఒక చిన్న రేపు ఇల్లు అద్దె కు తీసుకొని ఏటువంటి పించను రాక ఒకరోజు పని ఉంటే నెలరోజులు ఇంట్లోనే కూర్చొని ఎటు వెళ్లాలో తోచని పక్షంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితిని కొంత సహాయం చేయమని అడగడం జరిగింది వెంటనే నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఫౌండర్ నరసింహారావు ప్రతినెల డొనేషన్ ఇస్తున్న అద్దంకికి చెందిన రామకోటయ్య ఎలక్ట్రిషన్ ఇతనిని ఆమె పరిస్థితిని వివరించడం జరిగింది వెంటనే రామకోటయ్య గారు కొన్ని సరుకులు అందజేయడం జరిగింది ఈ సరుకులను ఈరోజు సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు గారి చేతులమీదుగా జ్యోతి గారికి సరుకులను అందజేయడం జరిగింది. అడగ్గానే సరుకులు అందించిన సమితి సభ్యులకు మరియు ఎలక్ట్రిషన్ రామకోటయ్య గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి బ్రహ్మారెడ్డి, రాధా, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి.

బాపట్ల (జనం రిపోర్టర్ ):సబ్సిడి రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి శుక్రవారం తెలిపారు. 2024 -25 ఆర్థిక ఏడాదికి అర్హులైన బీసీ, కాపు, రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య , ఈ బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు ఈనెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు . సంబంధిత సచివాలయం లో గానీ ఈ-సేవా సెంటర్ లో గానీ అర్హులైన అభ్యర్థులు ద్వారా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఘనంగా అనగాని పుట్టినరోజు శుభాకాంక్షలు



రేపల్లె (జనం రిపోర్టర్ ): రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ల మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను స్థానిక మండల కేంద్రమైన నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ ఆఫీసు మరియు స్వగృహము నందు సీనియర్ నాయకులు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ కార్యకర్తల నడుమ ఘనంగా బర్త్డే కేకును కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రిగారికి అభినందనలు తెలిసేయడానికి కార్యకర్తలతో కలసి కారులు, బైకులపై పుట్టినరోజు శుభాకాంక్షలు జై జై ద్వానాలతో ర్యాలీగా కోలాహలంగా బయలుదేరి మంత్రి నివాసానికి వెళ్లారు.

## స్థానికుడిగా నాకు మద్దతిచ్చి ఆశీర్వదించండి.. పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



రామడుగు,(జనం రిపోర్టర్ ):స్థానికుడినైన నాకు మద్దతివ్వండిఅందుబాటులో ఉండి సేవలనదిస్తాను అంతేకాని పారాషూట్ లీడర్లకు మద్దతు ఇచ్చి గోసపోవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా రామడుగు మండలంలో షా నగర్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా వచ్చి గోపాల్ రావు పేటలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ కానీ స్థానికుడిని అయినా తనకు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలుపొందిస్తే మండలంలో నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే గొంతుకనవుతానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల కృషికి పాటుపడతానని అన్నారు. తనకున్న ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యావంతులను తయారు చేశామని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో పాటు పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు స్పష్టం చేశారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉన్నదని అన్నారు. సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకు సమయం కేటాయించారని విమర్శించారు.నరేందర్ రెడ్డి ప్రసంగం అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున సన్మానం చేశారు.



## ఏపీ వార్డు సచివాలయ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొన్నూరు వార్డు సచివాలయ ఉద్యోగుల నూతన సంవత్సర-2025 క్యాలెండర్ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, కూటమి నాయకుడు వడ్రాణం మార్కండేయ బాబు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పొన్నూరు పట్టణ వార్డు సచివాలయ అధ్యక్షులుగా షేక్ ఇమ్రాన్, కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా షేక్ బాజీ బి, ఎన్ శ్రీకాంత్, టి ఆనందరావు, సంయుక్త కార్యదర్శిలు గా ఈ. అశోక్ కుమార్, సిహెచ్ వెంకటసుబ్బారావు, కోశాధికారిగా వి. సాయిరాం, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ, వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం.....

### విద్యాతోనే జీవితంలో ఏదైనా సాధ్యం... ఆదివాసీలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలి.... -మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోణి నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసువారి ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా,పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్య అవసర సరుకుల, వంట సామాగ్రి, చీరలు, దోతులు, లుంగీల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరైనారు. వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ.. ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని,





తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టల్స్ కలవు అందులో చేర్పించి చదివించాలి, సెలువుల లో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలి, అప్పుడే వారు మంచిగా చదువు కొని ఉద్యోగాలు సాధిస్తారు ఉన్నత స్థాయిలో ఉంటారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ, వారి ఉన్నతికి కృషిచేయాలని సూచించారు. గిరిజనులను విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి,వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు, కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని, మారుమూల గ్రామాలను సందర్శించి ప్రజలకు మరింత చైతన్య పరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని, స్థానిక సమస్యలను తెలుసుకోని, వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని, ఇతర ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో సమస్యల పరిష్కారం కు కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు పండగ సాయన్న..

### భూస్వాములకు రజాకర్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మర్చిపోలేనిది.. ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం... సొంత నిధులతో పండగ సాయన్న విగ్రహం.. రాయిని పల్లి లో విగ్రహావిష్కరణ కార్యక్రమం.. భారీ బైక్ ర్యాలీ,మంగళ హారతులతో స్వాగతం పలికిన గ్రామస్థులు.. భారీగా హాజరైన ప్రజలు.. తెనుగోలా సాయన్న ను ఊరూరా ప్రతిష్టించి తెలంగాణ సాయన్నగా తీర్చిదిద్దుదాం.. పాలమూరు యూనివర్సిటీకి పండగ సాయన్న పేరు పెట్టాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాం.. నీలం మధు ముదిరాజ్



(జనం రిపోర్టర్ ):నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. వనపర్తి జిల్లా







కొల్లాపూర్ నియోజకవర్గం పాన్ గల్ మండలం రాయిని పల్లి గ్రామంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహాన్ని ఆయన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న పేరు వచ్చిందన్నారు. ఈ మహానీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.పండగ సాయన్న సేవలను భావితరాలకు తెలియజేయాలని సంకల్పంతో పండగ సాయన్న విగ్రహలను ఊరూరా నెలకొల్పుతామని తెనుగోలా సాయన్న ను తెలంగాణ సాయన్నగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాలమూరు యూనివర్సిటీ కి పండగ సాయన్న పేరు పెట్టేలా చూడాలని ఆయన దృష్టికి తీసుకుని రాగా అందుకు సానుకూలంగా స్పందించిన నీలం మధు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డా,, పగిడాల శ్రీనివాసులు, బెక్కం జనార్ధన్, పండగ సాయన్న వారసులు యాదయ్య,నర్సింలు, సభాధ్యక్షులు శివ ప్రసాద్, దర్గేష్,నాయకులు మమత గౌడ్, పెబ్బేటి మల్లికార్జున్, వెంకటస్వామి,వాకిటి ఆంజనేయులు, చెన్న రాములు, పుట్ట బలరాజు, మెట్టుకాడి శ్రీనివాస్,కృష్ణ, పండగ సాయన్న విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి
### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



అమరచింత నర్వ (జనం రిపోర్టర్ )మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త దివంగత నేత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. కలామ్ స్ఫూర్తి యాత్ర లో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం స్ఫూర్తి యాత్ర బస్సు చేరుకున్న సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. బస్సులో



వివిధ పరికరాలను సూపర్ కంప్యూటర్ తో పాటు అన్నిటిని పరిశీలించి విద్యార్థులకు చూపించారు. యువ శాస్త్రవేత్త అభిలాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూటన్ మూడవ గమన సూత్రం వివరించారు. సూపర్ కంప్యూటర్ తో పెన్ను పేపర్ లేకుండా ఎలా రాయవచ్చు ఎమ్మెల్యేకు అభిలాష్ వివరించారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి సూపర్ కంప్యూటర్ ను పరిశీలించారు. బస్సులో ఉన్న పరికలాలను వాటి వివరాలకు తెలుసుకొని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సాంకేతిక, శాస్త్ర విజ్ఞాన్ని పెంపొందించేలా చేపట్టిన కలామ్ స్ఫూర్తి యాత్ర టీమ్ ను అబిందించారులిఈ కార్యక్రమంలో నర్వ మండల తహసిల్దార్ ఎంఈఓ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి, రవీందర్ రెడ్డి, శరణప్ప, వివేక వర్ధన్ రెడ్డి,రవి సంజీవ్ రెడ్డి, అయ్యపు రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని
### శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాగూర్....



రామగుండం(జనం రిపోర్టర్ )రామగుండం: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, వారి సతీమణి మనాలి ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గోదావరిఖని కోదండ రామాలయం ఆలయాన్ని సందర్శించారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ, ముక్కోటి



ఏకాదశి పర్వదినం భక్తుల కోసం ఎంతో ప్రత్యేకమైనది. ఈ పవిత్ర రోజున కోదండ రామాలయం వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యప్రదమైనది. ప్రజల సంక్షేమం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించాను అని తెలిపారు. ఆలయ పరిసరాలను పర్యటించిన ఎమ్మెల్యే , ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వైకుంఠ ద్వార దర్శన భాగ్యాన్ని పొందారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం



నందలూరు,(జనం రిపోర్టర్ )ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున



దర్శనానికి తరలివచ్చారు. క్యూ లైన్లు భక్తులతో నిండిపోయి ఆలయం కిటకిటలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు.సౌమ్యనాథ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదంముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయం ఎదురుగా ఉన్న సౌమ్యనాథ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## డ్రైనేజీ పనులను అడ్డుకున్న కాలనీవాసులు







అమరచింత వనపర్తి

జ(జనం రిపోర్టర్ )అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని నాలుగవ వార్డులో అవసరమున్న చోట డ్రైనేజీలు నిర్మించకుండా ఖాళీ ప్రదేశంలో నిర్మించడం పట్ల కాలనీవాసులు శుక్రవారం డ్రైనేజీ పండ్లను అడ్డుకున్నారు. అమరచింత పెద్ద చెరువు కాలువ దాదాపు 10 నివాసాల వెనుక మురుగునీరు వెళుతుందని ఇక్కడ డ్రైనేజీ నిర్మించకుండా పొలాల వద్ద డ్రైనేజీ నిర్మిస్తున్నారని కాలనీవాసులు బాలరాజు, హనుమంతు, సోలోమాన్, నవీన్, జానిస్టు, కిరణ్ ,ఆనందం, మదన్ ఆరోపించారు. మురుగు వాసన భరించలేకపోతున్నామని ఇక్కడినుండి కట్టాల్సిన డ్రైనేజీని జనావాసాలు లేని పక్కల నిర్మిస్తున్నరంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు పనులను నిలిపివేశారు. నేడు కాలువ పనులను దగ్గర నుండి ప్రారంభించాలని మునిసిపల్ కమిషనర్ ను కలుస్తామని కాలనీవాసులు తెలిపారు.

## : రాష్ట్ర ప్రజలందరి పై శ్రీ వారి ఆశీస్సులుండాలి....
## నీలం మధు ముదిరాజ్...

### శ్రీ రంగాపురం రంగనాయక స్వామి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న నీలం మధు..
### శ్రీ రంగసముద్రం రిజర్వాయర్,ఆలయ ప్రాంగణంలోని మ్యూజియం సందర్శన..



(జనం రిపోర్టర్ ):ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ శాంతులతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి ఉత్తర ద్వారం ద్వారా రంగ నాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. నీలం మధు మాట్లాడుతూ విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలి వెళ్లిన ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భాన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారన్నారు . వైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వారా దర్శనంతో స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి.. పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు. ఆ దేవదేవుడు ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ రంగ నాయక ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయం చుట్టు ఉన్న రంగసముద్రం కొలను చూడమచ్చటగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణలతో పాటు ఆలయాల అభివృద్ధికి సహకరించే విషయంలో తానెప్పుడూ ముందుంటానన్నారు. అనంతరం శ్రీ రంగ సముద్రం తో పాటు రిజర్వాయర్ ను, మ్యూజియం ను వారు సందర్శించారు. కార్యక్రమంలో డా,,పగిడాల శ్రీనివాస్, చొప్పరి వెంకటయ్య,నరేష్, పి వెంకటయ్య, ఎం రఘు,ఆంజనేయులు,మూర్తి,కృష్ణయ్య,బిసన్న,కృష్ణ, ఈశ్వరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## అందరివాడికి శుభాకాంక్షల వెల్లువ
## అట్టహాసంగా మంత్రి అనగాని జన్మదిన వేడుకలు
### పోటెత్తిన ప్రజానీకంతో.. పట్టణంలో పండుగ వాతావరణం

రేపల్లె (జనం రిపోర్టర్ ):రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీర్వచనాల నడుమ మంత్రి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ, మంత్రి అనగాని సత్యప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### పోటెత్తిన ప్రజానీకం.....

కిక్కిరిసిన జనం.. ఎటు చూసినా అనగాని అభిమానులతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చిన అశేష ప్రజానీకంతో పట్టణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యపసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతానని అన్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన కూటమి నేతలకు, ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వేలాదిగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి పసందైన వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేసి మనసున్న మారాజుగా కీర్తి గడించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వాళ్ళు గూడ పార్టీ శ్రీనివాసరావు. పంతాన్ని మురళీధర్ రావు పంతాన్ని సాయికుమార్ అన్నగారి శివప్రసాద్ బొమ్మిడి రామకృష్ణ ఎన్ సుబ్బయ్య తాత ఏడుకొండలు కొలసానిరాము దామెర్ల రాజారావు దండమూడి ధరణి కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఇండ్లు నిర్మించుకున్న వారికి
### ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గారికి సిపిఎం వినతి పత్రం



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసింది. 2023 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం చేపట్టిన ఇళ్ల స్థలాల పోరాటంలో భాగంగా ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని అనేక మార్లు గత ప్రజా ప్రతినిధులకు, రెవెన్యూ అధికారులకు , అర్హులకు అర్హులకుఇండ్ల పట్టాలు ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, 2024 అక్టోబర్ లో ఇండ్లు నిర్మించుకున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం నిర్మించుకున్న అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ కి సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరికి అందరికీ తప్పకుండా పట్టాలు ఇస్తామ నీ హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వి.కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు,ఎన్. బిక్షపతి భగత్ సింగ్ కాలనీ, కమిటి సభ్యులు ముత్తునూరి సంపత్, నరసింహ చారి, జి.తిరుపతి, వి. గీతాంజలి, సిహెచ్ పుష్ప, స్వప్న, శ్రీనివాస్ ,మార్త సంపత్, పోచాం, లింగయ్య, మంజుల, రజిత, సంధ్య, హలీమబేగ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీ అన్ష్ మీడియం హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులచే సాంప్రదాయ వేషధారణ లు, నృత్యాలు, గీతాలాపలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భార్గవి మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయానికి ప్రతీక నిలువెత్తు నిదర్శనం సంక్రాంతి పండుగ అని ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగను జరుపుకోవడం శుభ పరిణామమని అన్నారు. ఏటీఎం శివ నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత ప్రాధాన్యతను కార్యక్రమంలో వివరించారు. ఉపాధ్యాయులు , సిబ్బంది తల్లిదండ్రులు చిన్నారి , విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి



ఆత్మకూరు వనపర్తి (జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మునిసిపాలిటీ కేంద్రంలో కోటి 50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. పిజెపి క్యాంపులో 28 లక్షల వ్యయంతో






నిర్మించిన ఆక్సిజన్ పార్కు, 68 లక్షలతో మున్సిపల్ పార్క్ ను, స్ట్రీట్ లైట్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్, రహమతుల్ల, తులసీ రాజ్, నల్లగొండ శీను, గంగాధర్ గౌడ్, విజయలక్ష్మి,రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు పంటల రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి
## భూమిలేని కూలీలకు 12,000 చెల్లించాలి
### రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలి
### ప్రధాన మంత్రి పంటల భీమా పథకం అమలు చేయాలి
### మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు బొనస్ ఇవ్వాలి
### సింగిరెడ్డి కృష్ణారెడ్డి



(జనం రిపోర్టర్ ):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి రైతులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం రైతులను దగా చేయడమేనని తక్షణం రైతులకు పెండింగ్ లో ఉన్న మూడు పంటల రైతు భరోసా ఒక్కో ఎకరానికి 17,500/- చొప్పున తక్షణం విడుదల చేయాలని, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏటా 12000/- రూపాయలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఈ సంక్రాంతికి ఖాతాల్లో జమ చేయాలని సమగ్ర పంటల బీమా పథకం తక్షణమే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం బిజెపి కిసాన్ మోర్చా చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ....ప్రతి రైతుకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 64 లక్షల మంది స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని 60 శాతం మంది రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి శ్రీ బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, పట్టణ మండల రూరల్ యువమోర్చా అధ్యక్షులు చల్లా అనూష్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్యంలో నిజం మాట్లాడడం, నిజం నిర్భయంగా రాయడమే నేరమా.....?



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. ప్రజాసంఘాల నాయకులు ప్రజాస్వామ్యమని గొప్పగా చెప్పుకునే పవిత్ర భారత దేశంలో నిజం మాట్లాడడం, నిజం నిర్భయంగా రాయడమే నేరమ అని పలు ప్రజాసంఘాలు.ప్రజాస్వామిక వాధులు అన్నారు.ఇటీవల సత్తీష్ గడ్ రాష్ట్రం లోని బీజాపూర్ లో బస్తర్ జంక్షన్ యూ ట్యూబ్ రిపోర్టర్ ముఖేష్ చంద్రకర్ అత్యను తీవ్రంగా కండిస్తూ, శుక్రవారం గోదావరిఖని పట్టణం లోని స్నేహసాయితి గ్రంథాలయం ఆవరణలో సంస్మరణ సభ నిర్వహించి, ప్రజా సంఘాల ,ప్రజాస్వామిక వాధులు నివాళులు అర్పించారు.టియూ డబ్ల్యూజె ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ కోల లక్ష్మల్ గౌడ్ అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో పాల్గోన్న పలువురు వక్తలు మాట్లాడుతూ, దండకారాణ్యంలోని బీజాపూర్ లో ఓ కాంట్రాక్టర్ చేసిన అవినీతి అక్రమాన్నీ బాహ్య ప్రపంచానికి తన వార్తల రూపంలో బహిర్గతం చేసినా విధానాన్ని, ఓర్వలేని అక్కడి కాంట్రాక్టర్ విలేఖరి ముఖేష్ చంద్రను అత్యంత కిరాతంగా చంపి, సెప్టిక్ ట్యాంకులో దాచిన మారణ హోమాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజె ఐజేయూ ధాడుల నివారణ కమిటి కన్వినర్ సీపెల్లి రాజేశం, జిల్లా నాయకులు సురభి శ్రీధర్, రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లయ్య, ప్రధానకార్యదర్శి ఎరుకల రాజయ్య, సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్య గౌడ్, స్నేహసాయితి గ్రంధాలయ చైర్మెన్ ఏలేశ్వరం వెంకేశ్వర్, పొరేటి వెంకట్ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై పోచమల్లు, ప్రొఫేసర్ సుధాకర్ డి జె ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్ తదితరులతో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు,ప్రజాస్వామిక వాధులు పాల్గోని ముఖేష్ చంద్రకర్ హత్యను తీవ్రంగా ఖండించారు దోషులను కటినంగా సిక్షించి మృతుడి కుటుంబానికి 10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చెశారు. రానున్న రోజుల్లో జర్నలిస్టులపై ఈ లాంటి ధాడులు, దౌర్జన్యాలు జరగకుండ కఠినమయిన చట్టాలను అమలు చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రుసుం , అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్దీకరించుకోవాలి....

## జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపధ్యంలో 2020 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగాల్లో సంప్రదించి నిర్ణీత రుసు%శీ% , అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి స్థలాలను క్రమబద్దీకరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తెలిపారు.గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి, అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుంది. అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి రామగుండం , పెద్దపల్లి , సుల్తానాబాద్ , మంథని మునిసిపాలిటీ లలో ఇదివరకు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వె%శీ%టనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

# జమ్మికుంట బీజేపీ నగర అధ్యక్షుడు గా అవకాశం ఇవ్వాలి.....

## బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కుంబల వెంకట్రాజం....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. జమ్మికుంట బీజేపీ నగర అధ్యక్షుడు గా అవకాశం ఇవ్వాలని, పూర్వము ఎబివిపి లో ఆర్ఎస్ఎస్ లో, బీజేపీ పదవులలో పని చేసిన అనుభవం ఉన్నదని, ఈసారి నాకు జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ గా అవకాశము ఇవ్వాలని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కరీంనగర్ పార్టీ ఆఫీసులో కలువడం జరిగిందని కుంబల వెంకట్రాజం తెలిపారు.

# రంగాపూర్ గ్రామ శివారు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం...





రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామ శివారు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో వాహనం బైక్ను ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళ్లితే పెద్దపల్లి వైపు నుండి మంథని వైపు వెళు తున్న బొలెరో వాహనం,రాఘవపూర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడంతో, స్థానికులు 108 సమాచారం ఇవ్వగా స్పందించడం, 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.రాజీవ్ రహదారిపై ప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు .చనిపోయిన వ్యక్తి చుంచు రాజకుమార్ గా గుర్తింపు, మరొక వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బి,ఎస్, ఏమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్




(జనం రిపోర్టర్ ): బి,ఎస్, ఏమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఈ సంబరాల్లో పిల్లలు పాల్గొని పిల్లలు అనేక వేషదారులతో ఆకట్టుకున్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య



అతిథులు గా కరస్పాండెంట్ శ్రీనివాసరావు మరియు ప్రిన్సిపల్ గణేష్ కుమార్ మరియు అధ్యాపకులు పాల్గొని స్కూల్లో సంక్రాంతి సంబరాలు జరిపించారు

# తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్డులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,(జనం రిపోర్టర్ ):నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు.నవాబుపేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు శంకుస్థాపన,20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనురాధ,



గ్రామ మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకట్ రెడ్డి, నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి,నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్కందడ నరసింహా రెడ్డి, మహమ్మద్ ఖదీర్,చిట్టీపు రాజశేఖర్ రెడ్డి, నవాబుపేట మండల మార్కెట్ కమిటీడైరెక్టర్లు, సామ వెంకట్ రెడ్డి,అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్






విజయనగరం జిల్లా కొత్తవలస (జనం రిపోర్టర్ ): కొత్తవలస శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ వారు వారి ఆధ్వర్యంలో నేడు కడప లో కలెక్టర్ కార్యాలయం వద్ద చేతన ఫౌండేషన్ వారి సహకారం తో దివ్యంగులు కు కృత్రిమ అవయవాలు పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి లు గా విశ్వేశ్వరావు , కడప, శ్రీ. మణికంఠ గారు (నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రక్ట్ యూత్ ఆఫీసర్ ) విచ్చేసారు.ఈ కార్యక్రమం లో సుమారు 70 మందికి పైగా కృత్రిమ అవయవాలు పంపిణి చేయటం జరిగింది.. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ రావిర్తి జగదీష్ కుమార్ గారు మరియు ట్రస్ట్ సభ్యులు, చేతన ఫౌండేషన్ బృందం పాల్గున్నారు.

# గోదావరిఖని లో ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి....

## విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ జి కి లేఖ రాసిన మద్దెల దినేష్.....



రామగుండం::(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 10. గోదావరిఖని లో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్ జి కి లేఖ ద్వారా కోరామని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశంలో ఆర్థిక వ్యవస్థ, ప్రపంచీకరణ విస్తరించినందున పాస్పోర్ట్లు, సంబంధిత సేవలకు డిమాండ్ పెరిగిందని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి, పాస్పోర్ట్ సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం మే 2010లో పాస్పోర్ట్ సేవా ప్రాజెక్ట్ (పి.ఎస్.పి ) ని ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పి.పి.పి) మోడ్ లో అభివృద్ధి చేయబడిన ఈ ప్రాజెక్ట్, పాస్పోర్ట్ మరియు సంబంధిత సేవల డెలివరీ కోసం సరళమైన, సమర్థవంతమైన, పారదర్శక విధానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాల జాబితాదేశంలో మొత్తం 37 పాస్పోర్ట్ కార్యాలయాలు ఉన్నాయని, పాస్పోర్ట్ సేవా ప్రాజెక్ట్లో భాగంగా దేశంలో ప్రారంభించబడిన 93 పాస్పోర్ట్ సేవా కేంద్రాలకు (పి.ఎస్.కే) ఈ కార్యాలయాలకు అదనమని ఆయన తెలిపారు. దేశంలోని ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాలు (ఆర్.పి.ఓ) దేశంలోని ప్రతి మూలలో ఉన్నా, కొన్ని ప్రధాన కేంద్రాలలో లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని దాని పొరుగు ప్రాంతాలలో గణనీయమైన జనాభా ఉందని , వారు ఉపాధి, చదువు, వ్యాపారం, ఇతర ప్రయోజనాల కోసం తరచుగా గల్ఫ్ తో పాటు ఇతర దేశాలకు కూడా వెళ్తారని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్పోర్టు కార్యాలయం లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫలితంగా, పాస్పోర్ట్ సేవలను కోరుకునే వ్యక్తులు కరీంనగర్, నిజామాబాద్, హైద్రాబాద్ లాంటి దూరం ప్రయాణించ వలసి వస్తుందని, దీని వల్ల పాస్ పోర్ట్ కావాల్సిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలోనే ప్రాంతీయ ప్రత్యేక పాస్పోర్ట్ కార్యాలయం లేకపోవడం వల పౌరులకు అనేక సవాళ్లను ఎదురుకుంటున్నారని , సకాలంలో మరియు అవసరమైన పాస్పోర్ట్-సంబంధిత సేవలకు వారి ప్రాధాన్యతను అడ్డుకుంటుందన్నారు.గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల స్థానిక నివాసితులు ఎదుర్కొంటున్న భారాలు గణనీయంగా తగ్గుతాయన్నారు.పాస్పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించవచ్చు, వారు ప్రస్తుతం పడుతున్న కష్టాలను తగ్గించవచ్చన్నారు. గోదావరిఖనిలో పాస్పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రభుత్వ కీలకమైన సేవలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ విషయంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి, స్థానిక పెద్దపల్లి ఎంపీ కూడా శ్రద్ధ వహించి ప్రజల అవసరాలను గుర్తించి పరిశీలన చేయాలని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం గోదావరిఖని వాసులకు సులభతరమైన పరిపాలనా ప్రక్రియలను చేయడానికి ఒక అద్భుతమైన ముందడుగు పడుతుందన్నారు. కేంద్ర మంత్రి, ఎంపీ వంశీ ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటారని, అందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆయన పంపిన లేఖలో కోరామని దినేష్ తెలిపారు.

# భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ పెద్దవడుగూరు మండల సమితి అద్వర్యంలో కీష్టిపాడు సచివాలయము దగ్గరధర్నా.

పెద్దవడుగూరు:విషయం:- పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు కేటాయించిబీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా ధర్నా సంధర్భంగా సీపీఐ మండలకార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాలపట్టాలు ఇవ్వడం జరిగింది. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగింది, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడేవైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయి.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి గారు అదే విధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపుపట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం ?

# గురజాడ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

అనకాపల్లి:అనకాపల్లి పట్టణంలో స్థానిక రింగ్ రోడ్ లో గల డాక్టర్ ఎం.వి.వి సత్యనారాయణ మెమోరియల్ గురజాడ పబ్లిక్ స్కూల్ నందు శుక్రవారం సంక్రాంతి సంబరాలు కోలాహలంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా అలరించారు. పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో తోరణాలు , గాలి పటాలతో , చెఱుకు గడలు , మామిడి తోరణాలతో పల్లె వాతావరణంతో పండుగ శోభ తీసుకొచ్చారు. భోగి మంటలతో వేడుకలకు నాంది పలికారు. పొంగళ్ళు తయారు చేసి సూర్యభగవానుడికి నైవేద్యం పెట్టారు. మరికొందరు విద్యార్థులు ఆకర్షణీయమైన రంగవల్లు లతో సంక్రాంతికి ఆహ్వానం పలికారు. చిన్నారులు వేసిన హరిదాసు , సోదఅమ్మ , గంగిరెద్దుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.పలువురు విద్యార్థులు సంక్రాంతి పాటలతో చేసిన నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. విద్యార్థులు నోరూరించే తెలుగు వంటకాలను రుచి చూపించారు. అనంతరం భోగి మంటలు వేసి భోగి చుట్టూ విద్యార్థినిలు విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు.అనంతరం కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి జ్యోతి మాట్లాడుతూ ఈ ఏడాది సంక్రాంతి వేడుకలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ముక్కోటి ఏకాదశి రోజున వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషమని అలాగే వెంకటేశ్వర స్వామి నూకాంబిక అమ్మవారి అనుగ్రహంతో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని వివరించారు. పండుగలు సాంస్కృతిక వైవిద్యం గురించి ఎంతో నేర్పుతాయన్నారు. ఈ సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులతో బలమైన బంధాలు ఏర్పడి కలతలను దూరం చేసే అనుబంధాల వేడుక అని తెలియజేసారు.కార్యక్రమంలో పాఠశాల ఆఫీస్ సిబ్బంది , ఉపాధ్యాయులు , విద్యార్థులు , విద్యార్థినిలు పాల్గొని గురజాడ సంక్రాంతి సంబరాలు విజయవంతంగా నిర్వహించారు.

# మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలపు ఒప్పందాల అమలుకు జీవో జారీ చేయాలి

### ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలి : సి ఐ టి యు, మున్సిపల్ కార్మికులు

ఆత్మకూరు : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందల అమలుకు జీవో జారీ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని సీఐటీయు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, పెద్ద నాగరాజు, తిమయ్య, గొడుగు రాజు, ప్రసాద్, సువర్ణమ్మ లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలో గౌడ్ సెంటర్, బస్టాండ్, తహసిల్దార్ కార్యాలయం మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి,

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com